ఇద్ధరి అద్ధరి

ఆలమూరు రాజగోపాలరావుగారు బి. యె.

౧

అప్పుడే పశ్చిమాద్రిలో సూర్యుడు మునిగాడు. మేరీ మెల్లిగా తండ్రిని నడిపించుకుంటూ తీసుకొచ్చి అపూలవనంలో తనతల్లిగోరీదగ్గర కూచోపెట్టి తనెల్లిపోయింది. మాట్యూస్ తనసతిగోరీకేసి చూశాడు. ఇన్నిపువ్వుల్తో దాన్ని అలంకరించాడు, ముద్దెట్టుకున్నాడు. కళ్లలోనీళ్లునిల్చాయి. ఒఖసారి కొడుకూ, కొడుకు రాసిన ఉత్తరాలుజ్ఞాపకం వచ్చాయి. జేబులోంచుత్తరాలు తీశాడు, చదువుకున్నాడు. 'అయ్యో! డానియల్ యింతట్లోకే అత్తింటికోడలివై పోయావా! ఆడపిల్లకి పుట్టింటున్నంత సేపు పుట్టిల్లు తండమనుంటుంది. పెళ్లవటంతోనే పుట్టిల్లు పరాయిల్లవుతుంది. అంతేకదా డానియల్ నువ్వూను' అనుకున్నాడు. 'డానియల్! నీతండ్రిని, నీరక్తం, నీప్రతిబింబం, చీకుముసలిని, కాటికి కాళ్లుసాచుకొని, మతిచెడి, ఘడియలమీద ప్రాణాలాధరం చేసుకున్నాను- ఈదీనసమయంలో, యీచరమావస్థలో, నీచెయ్యి నా హృదయంమీద వేసి "నాయనా" అని పిలవ్వూ? నిన్ను పెంచి పెద్దచేశానే, నానుకృత ఫలం అనిపాడి అడానే. విజ్ఞానీగానే. ఒఖసారి-మరణోన్ముఖుడు, రోగపీడితుడు, దరిద్రుడు భిక్షవలె దెంగకొనిఉన్నాడు. నీకోఅకే అగిఉన్నాడు" అనిరాయించానే. రాలానే-డానియల్ నీతండ్రంటే నీకో్కపవా, నిసపనా, నిర్దయా-లేదు. డానియల్, నువ్వుసరళుడవు చిన్నవాడవు, అంచేత-డానియల్ నువ్వు పొరబడుతున్నావునుమా. మేరీనీచెల్లెలు, నీతల్లి ప్రతిబింబం దాన్ని నువ్వెత్తుకు ముద్దాడవు. దాని మూత్రపురీషాలు నీశరీరాన్నింకాయి. అదిపరజాతా? అది నలుపా? ఇదినీదేశంకాదు? నీతల్లికీదేశంకాదు? నేనీదేశమాత గర్భంల్లో నాఅస్థికలు దాచుకోనూ? లేదు దాచుకోను-పొరపాటు-అయ్యో డానియల్, కొడకా నీవు ధన్యుడవు-నేను ద్రోహిని. అపరాధిని-ఆయుజ్ఞని పెదవిల్తో, అప్రసన్నటోన్ముఖవైన గులాబీలవంటి నోళ్లతో, ఆనందంగా పాలుతాగుతూన్న పసికూనన్ని, వాళ్లతల్లుల ఒళ్లలోంచిడేగలాతన్నుకు పోలేదూ, వాళ్లతల్లితండ్రుల్నిచంపలేదూ! వాళ్లపిల్లల్ని చెఱబట్టాను. వాళ్లరక్తంతాగాను. వాళ్లగుండె గుహచేసుకు నిద్రించాను. నాపాపం నన్నుకట్టిచంపదూ. ధర్మదేవతలేదూ; నిజం, డానియల్, నీతండ్రిమాటవినకు. కరుణ మింగెయ్యి. ప్రళయరుద్రిలా తాండవించు. పగపూనిన నల్ల తాచులా కోఅతీపు తీర్చుకో. అగ్ని పర్వతంలా ఉడికెత్తిపో. అనుకుంటూ మాట్యూస్ లోలోపలకుల్లి పోయాడు. అయ్యో మేరీ! నేబతకనమ్మా! అంటూ అవుత్తరాలక్కడ పడేసి గొల్లునేడ్చాడు. మేరీ పరిగెత్తుకొచ్చింది. నాయనా యిప్పుడే కదా జావకోసంవెళ్లాను. ఇంతఖంగారైతే యెల్లా, బాబూనువ్వు బెంగమాను. ఇదిగో యీరాత్రో రేపొద్దున్నో వస్తాడన్నయ్య. శరీరం అమ్మింతర్వాత శలవు మనిష్టవాఁ అంటూ జావయిచ్చింది. "మేరీనిజంగా నాడానియల్ వస్తాడా? నాకళ్లకాయలు తీరతాయా? నా ఆత్మశాంతిస్తుందా? రాదమ్మా అతనురా"డంటూ అజావతాగాడు. మేరీ అతన్ని యింట్లోకి తీసుకుపోయి పడుకో పెట్టింది. సాయంత్రంకోసినపువ్వులు దండగుచ్చుచూ మధ్య మధ్య తండ్రి కదిలేచూస్తూ గడియారంకేసి

చూసి మందులిస్తూ మేరీ ఆరాత్రిగడిపింది. పొద్దున్న తండ్రిలేచాడు. కాస్తకుదుట బడ్డాడు. తండ్రి సెలవు మీద పువ్వులదండలుచ్చుకుని, పట్టణంలో అమ్మి నాలుగు రాళ్లేసి కడుపునింపుకోటానికి మేరీ వెళ్లింది. ఆనాడు పట్టణంలో పెద్దమీటింగు మేరీ అక్కడికిపోయింది.

౨

ఆనాడు ఆదేశంలో రాజ్యసంస్థాపనార్థం ప్రేరేపింపబడిన మహా యుద్ధాల్లో వెన్నివ్వక గుండె డిగ్గి పోరాడిన తెల్లసర్దారులలో మాట్యూస్ అగ్రగణ్యుడు. అధికార్లతని ధైర్యసాహసాలికి తెల్లపోయి, పతకాలేం బహుమానాలేంవర్షం కురిపించారు. నాటి రణరంగాల్లో యేమూలచూసినా మాట్యూసే. మాట్యూస్ మాటే. మాట్యూస్ కబుర్లే. తుపాకీపుచ్చుకోటం కత్తితిప్పటం. ఇళ్లంటించటం. జనాన్నిచంపటం. ఆస్తులుకొల్లి గొట్టటం, అతనినిత్య చరిత్ర జీవితం అయిపోయింది. అతనాదేశంలో అడుగెట్టింది మొదలు అతని అభివృద్ధి శ్రేయస్సూ యింతింతలుగా పెరిగిపోయింది. తన జీవితంలో స్థిరత్వంకలిగిందని ఆనందించేడు. ఆశావీథుల్లో ఒకసారి చక్రంతిప్పేశాడు. భావిజీతంలో బంగారంమేడలు పుష్పించిన వనాలు చూశాడు.

అప్పటికి 'రాణీ' ఎదిగినపిల్ల, రాణీ తండ్రి మాట్యూస్ దగ్గర వంటవాడు. రాణీ అప్పుడప్పుడు తన తండ్రితో వస్తూ బజార్నించి వంటకానికి కావసిని వస్తువులుతెచ్చి పెడుతూ తనతండ్రికి వండటంలోకూడా సహాయంచేస్తూండేది. తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రివృద్ధుడు. అంచేత తనుకూడా తండ్రితోకూటు మాట్యూస్ ఉప్పేతినేది.

వృద్ధుడైన తండ్రి దివంగతుడయాడు. ఇహరాణీయే మాట్యూస్‌కు దిక్కయింది. మాట్యూసే రాణీకి దిక్కయాడు. అదే అతనికి వండిపెట్టేది. అదేయిల్లూ వాకళ్లుసర్దేది. మొదట్లో, పరజాతి స్త్రీ; చిక్కిన శరీరం. నల్లనికళ్లూ, నల్లనిజుట్లూ, నల్లనిశరీరం మాట్యూస్‌కు వెగటనిపించింది. కాని మోహం మితిమీరింది. బలవంతం చేశాడు. దినాలుగడిచాయి. అచ్చు మాట్యూస్ మాట్యూస్ నోట్లోంచూడిబడి నట్లున్నాడు. రాణీకంది మొగపిల్లాణ్ణి తెల్లని పిల్లాణ్ణి.

మాట్యూస్ గుండె గుభీలుమంది. పర్వతంమీద పడిందనుకున్నాడు. రానురాను ఆతల్లిప్రేమ చూశాడు. ఆకొడుకు ఆటపాటలు చూశాడు. ఆ అవ్యక్తమధురమైన మాటలు చూశాడు. హృదయంలో పాషాణంపోయి ఓనూత్నకమలం వికసించింది. రాణీఅంటే తరిమెట్టినిదయ, నిష్కలంకమైన అనురాగం, అనంతమైన వాత్సల్యం ఉద్భవించాయి. దీనికి తోడు రాణియొక్క కోమలమైన మనస్సు, నవనీతంవంటి హృదయం, దీనులయెడదయ, అతన్ని జయించాయి. ఇహరాణీయే మాట్యూస్, మాట్యూసే రాణీ అయి పోయారు. రాణీ నిజమైన భార్యైపోయింది. మాట్యూస్ పవిత్రమైన భర్తయిపోయాడు. కొడుక్కి 'డానియల్' అనితన తండ్రిపేరెట్టాడు.

యుద్ధం అంటే, యింక మాట్యూస్‌కి రోతనిపించింది. ఒహళ్లచావంటే తన చావనిపించింది. శాశ్వతమైన సుఖం, నిరాడంబరమైన జీవనంకావాలన్నాడు. ముఖరేఖల్లో విచారలక్ష్మి ప్రవేశించింది. కళ్లలో ఆత్మతేజం ప్రజ్వలించింది. ఆఅధికారసేవలో బానిసత్వం కనబడింది. అధికార్లొత్తిడిచేశారు. మాట్యూస్ సెలవెట్టాడు. జబ్బన్నాడు. పించనిమ్మన్నాడు. పైవాళ్లు 'డిస్‌మిస్' చేశావన్నారు. ఇంటికొచ్చాడు. ఇంత గుడ్డ పట్టెడన్నంచాలన్నాడు. ఇంట్లోమార్పు. వంట్లోమార్పు. జగమంతామార్పు. ఇల్లాంతా పుస్తకాల్తోటీ పటాల్తోటీనిండింది. భగవత్సంబంధమైన గీతలు రాతలు తీశాడు. కాస్తకాస్త జీర్ణంచేసుకుంటూ కూచున్నాడు.

575

౩

భార్య భర్తకి కడుపునిండా అన్నమెడుతుంది. జ్వరంవస్తే మేలుకొని చూస్తుంది. కష్టంవస్తే యేడుస్తుంది. అంతేకాని ఉద్యోగం మానేస్తానంటే సుతలాం ఒప్పుకోదు. అందులో పెద్ద ఉద్యోగం. పదిమంది చేతికిందుండే ఠీవి. అయినా అరచేతులలో ప్రాణాలెట్టుకుని, కత్తిమీదసాముచేస్తూనుంచోమంటే నుంచుని కూచోమంటే కూచుంటూ జీవనంగడపటంకన్న మానుటయే మేలనిపించింది రాణికి. కాని పిల్లాణ్ణి చూసుకుంటే మట్టుకు ముందుగతి యెల్లాగా అనిపించింది. ధర్మం కవచంగా ధరించి, ధైర్యంతోడు సీదచేసుకుని, పతికి చేదోడూవాదోడూ అయి మెలగే యింటిపడుచుకి కష్టపరంపరలు బుద్బుదప్రాయాలు. ఆక్రాణ్ణి తీసుకు పట్టణంవిడిచి పక్కనున్న ఓపల్లెటూరుచేరారు. తమకున్నరొఖం రాణీ నగలుపెట్టి యింతభూమికొన్నారు. చక్కని భూస్వాములయారు. వరినాలుగేళ్ళలో గృహకృత్యనైపుణ్యంచేతనేం సంసారం పొందికచేతనేం మరింత భూమికొన్నారు. అప్పటికన్న యిప్పుడే హాయనిపించింది.

మల్బారు ఆడపిల్ల. మేరిపుట్టింది. పాపం నెల తిరక్కుండా సూతికజ్వరంచేత రాణీ మంచాన్నడింది. మాట్యూస్ చేత చేతిలో చెయ్యేయించుకుంది. మేరీ నతనిచేతులోపెట్టింది. డానియల్ నతనికప్ప జెప్పింది. శరీరాన్ని విడిచింది. రాణీని ఆతోట్లోనే సమాధిచేశారు. నిత్యం ఆమరణం కాస్సేపన్నా ఆసమాధిదగ్గర కూచోందే మానేవాడు కాదు మాట్యూస్.

డానియల్ పసికుంక, మేరీ కళ్లుతెఱవనికూన. మాట్యూస్ మొగాడు. ఆపిల్లల్ని పెంచేవారెవరు చూచేవారెవరు? అయితే ఏం ఇంత దబ్బేకాదు. పదిమంది నౌఖర్ల నెట్టాడు. తల్లి లేని లోటుతప్ప మఱి లోటేం కనపళ్లేదు.

డానియల్ పెద్దాడయాడు. విద్యనేర్చాడు. ఉన్నత విద్యన్నాడు. పరదేశం పోవాలన్నాడు. తండ్రి ఒద్దన్నాడు, బతిమాలాడు. కొడుకు మూతిబిగించాడు పట్టు విడవలేదు. తల్లిలేని బిడ్డ. తండ్రి సరే అనక తప్పింది కాదు.

౪

గంటకొట్టింది. డానియల్ ఆఖరి నమస్కారంచేశాడు. మేరీ యేడిచింది. మాట్యూస్ కన్నీళ్లకడవై పోయాడు. ఓడ బయల్దేరింది. మాయమైపోయింది. యువకులహృదయాల్లో బహుశః పాషాణాలేకాని కోమలత్వం లేవనుకున్నాడు. మేరీని వెంటబెట్టుకుని యింటికివచ్చాడు మాట్యూస్.

డానియల్ 'సీమ' జేరాడు. పరదేశవాసం. కొత్తమొహాలు. కొత్తజీవనం. కొత్తభాష. మొదట్లో తండ్రికోసం బెంగెట్టుకున్నాడు. మేరీకోసం యేడ్చాడు. ఎవరైనా పిల్లలు కనబడితే మేరీ యిల్లాఉంటుందను కునేవాడు. మేరీ, తనూ ఆడుకున్నరోజులు పాడుకున్నపాటలు జ్ఞాపకంచేసుకున్నాడు. ఆనందం విచారం రెండూ ఉప్పొంగిపోయేవి.

మొదట్లో తండ్రికి రోజూ ఉత్తరాలు రాశేవాడు. రానురాను వారానికోటి. ఆపైన నెలకోటి. తర్వాత జ్ఞాపకంవచ్చినప్పుడెప్పుడైనా. యిల్లామారింది. డానియల్ మెల్లిగా తన చదువులోంచి ఆటల్లోను స్నేహితుల్లోను పరిచయుల యిళ్లంలోనుపడిపోయాడు. విదేశవేషాలు, విదేశభాషలు, విదేశలాంఛనాలు అలవాటు

బడ్డాయి. చూస్తూండగా ఆదేశీయుడైపోయాడు. తల్లిదండ్రుల్ని తలుచుకుంటే తలవంపనిపించేది. చదువయింది. బయల్దేరలేక, బయల్దేరలేక స్వదేశానికి బయల్దేరాడు.

ఇంటిదగ్గిరివాళ్లు యివాళొస్తాడు. రేపొస్తాడనుకున్నారు. ఇంట్లో ఆస్తంతా డానియల్ చదువుగా మారింది. మాట్యూస్‌ని దరిద్రం ఆవహించింది. ఇహ వాళ్లకి మిగిలింది ఓ దొడ్డి, యింతయిల్లు. మేరీ దొడ్డినిండా పువ్వుల మొక్కలేసింది. రోజూ పువ్వులు కోసేది. దండలుగుచ్చేది. పట్నంలోకిపోయేది. అమ్మేది. తనకడుపు, తండ్రికడుపు నింపేది. డానియల్ యెప్పుడువస్తాడా అని యెదురుచూస్తూ ఉండేవారు.

డానియల్ బయల్దేరాడన్నారు. తండ్రికి ఆత్రం పట్టలేదు. మార్వాడీదగ్గరకెళ్లాడు. అప్పు తెచ్చాడు. డానియల్ కోసం యిల్లంతా అలంకరించాడు. కొత్తవస్తువులు కొన్నాడు. కొత్తగుడ్డలు తెచ్చాడు. రైలెక్కాడు. రేవుదగ్గిరికెళ్లాడు. డానియల్ నానుమాలుకట్టాడు. చేతులుచాచుకొని 'డానియల్ డానియల్' అని పరుగెత్తాడు. డానియల్ తిరిగిచూళ్లేదు. తన్నుచూసీ, అనుమానంపట్టనట్టు తప్పించుకుపోతూన్న డానియల్ని చూశాడు. అతని పక్కనున్న పాశ్చాత్యపడుచు తన కోడలని గ్రహించాడు. దరిద్రంలో యెండచే నలుపెక్కిఉన్న తన తండ్రి నెక్కడ తన భార్యచూసిపోతుందో అని పెడమొహంతో రెండుఖబుర్లుచెప్పి ఓ సలాం కొట్టి తటాలున పెళ్లాంతో బండెక్కి వెళ్లిపోయాడు డానియల్.

మాట్యూస్ యింటికివచ్చాడు. డానియల్ ఉద్యోగంలో ప్రవేశించాడు. మాట్యూస్‌కి రోగం ప్రవేశించింది. మాట్యూస్ డానియల్‌కి ఉత్తరాలు వేశాడు. డానియల్ తనతండ్రి నొక్కణ్ణీ తనదగ్గరికి రమ్మన్నాడు. మేరీవద్దన్నాడు. మేరీని విడిచిపెట్టమన్నాడు. మేరీని మరిచిపొమ్మన్నాడు. చివరకి డానియల్ తండ్రిని మరిచిపోయాడు.

మాట్యూస్‌కి రోగం ఎక్కువయింది. బెంగవృద్ధయింది. మేరీ అల్లాగే తనతోట్లో పువ్వులమ్ముతూ తండ్రిని కాపాడుతూండేది. ఆనాడు అల్లాగే తండ్రినడిగి ఊళ్లో మీటింగులో పువ్వులమ్మపోయింది.

మేరీ తండ్రిదగ్గిర శలవుపుచ్చుకొని తోట్లోకొచ్చింది. ఇంకా యిన్ని పువ్వులు కోసుకుంది. గబగబా మీటింగు కోసమని వెళ్లిపోయింది.

నిశాకాంత శ్యామలమై పుష్పితమైన ఆవనలతలమీద పన్నీరుజల్లి పారిపోయింది. దినకరుడు మెల్లిగా ఆ ఆకులమీద పువ్వులమీద మెరిసి దొల్లిపోతూన్న చిన్నచిన్న మంచుముత్యాలేఱుకుంటున్నాడు. మెల్లిగా దేక్కుంటూవచ్చి ఆ ప్రశాంతమైన సమయాన్ని మాట్యూస్ తనభార్య సమాధిదగ్గిర చేరాడు. వెఱ్ఱి ఆనందంలో మునిగిపోయాడు.

ఆనాటి మీటింగులో ఆదేశముయొక్క ఉన్నతిని గురించి మాట్లాడారు. ఉద్రేకపూరితమైన ఆ ఉపన్యాసాలు జనాన్ని ఎత్తిపడేశాయి. ఒక్కొక్కళ్లు శిబిచక్రవర్తులో, రాణాప్రతాపులో, ఝాన్సీలక్ష్మీ బింబంమట్టుకు బాయిలో అయిపోయారు. మేరీయింటి మొహంపట్టింది. ఆ ఉద్రేకమైన మనస్సులోంచి తనస్థితియొక్క పోలేదు. తనతండ్రికి తానోభారమైపోయినట్లు గ్రహించుకుంది. ఇంత తాడో, అంతగొయ్యో తన్నుధరించక పోదనుకుంది. ఆనాటి సాయంకాలమే జరగాలనుకుంది, ముహూర్తం నిశ్చయించుకుంది. ఇంతలో చటుక్కున మార్వాడీ కనపడ్డాడు. మేరీగుండె గుభేలుమంది.

మేరీ:—అయ్యా! క్షమించండి. మీడబ్బు కొద్దిరోజుల్లో—

మార్వాళీ:—లేదమ్మా మీఅన్నయ్య మాడబ్బంతా మా కిచ్చేశాడు. అబ్బో! తెలయింది. అణాపైసల్తో అహో-ఏం సరసుడమ్మా. అడక్కుండా, నంచో పెట్టకుండా. అల్లావుండాలి కాతా అంటే, డబ్బిచ్చాడు నోటు(ట్రాన్స్ఫరు పొందాడు.

ఒఖసారి చేటంత అయింది మేరీమొహం. అన్న మారిపోలేదనుకుంది. మార్వాళీమాటలు వినకుండానే ఒఖపరుగులో పోయింది. తండ్రితో సువార్త చెప్పటానికి ఇంటికెల్లింది. గబగబా తలుపుకొట్టింది. తలుపువేసి చూసింది. తలుపుమీద కాయితంకనబడింది. జప్తుకాయితం మాట్యూసాస్తి జప్తుచేశారు.

ఎల్లాగ ? నోటు(ట్రాన్స్ఫరుపొంది.

ఎవరు ? డానియల్.

ఎందుకని ? ఆస్తి ఆన్యాక్రాంతం చెయ్యకుండా.

మేరీ తనేకదా అన్యురాలని గ్రహించిది. లోపల్నించి మూలుగు వినబడింది. తలుపుతట్టింది. యేడుపు బొబ్బలు వినబడ్డాయి. తనతండ్రి నెత్తుకుపోతున్నారో, బాధపెట్టి చంపుతున్నారో అనుకుంది. ఒఖతన్నుతన్నింది. తలుపూడిపడింది. లోపలికొఖ ఉరుకురికింది.

❦

మాట్యూస్:—నేనే-నేనే-మేరీ. మరెవ్వరూలేదమ్మా. లక్షలకొద్దీ ప్రాణాల్తీసిన యీ చెయ్యి ద్రోహం చెయ్యలేకపోయింది. అమ్మా కత్తిపోటు గురితప్పింది:-అయ్యో-.బాధ-. మేరీ-నీ సోదరుడు-కాదు, కాదమ్మా-. నా కొడుకు-. నాసమోనా-.నా ఆస్తి—

మేరీ:—నాన్నా నువ్వింత భీరుడవా-

మాట్యూస్:—అమ్మా-నీవూ నన్ను నిందిస్తున్నావా? ఆ గోరీకేసిచూడు-.ఈ చేత్తో అతన్ని-

మేరీ:—అగు-నాన్నా-నీపాదములు సాక్షి, అదృష్టంతో నువ్వు ప్రాణత్యాగం చేసుకున్నందుకన్నా గాని—

మాట్యూస్:—అయితే, అమ్మా-మేరీ-నే బతకను-బాధ-మేరీ నీవు నిజంగా నాకూతురువేనా?

మేరీ:—నాన్నా-నేను నీ మేరీనికాను-నీ కూతుర్ని కాను.

మాట్యూస్:—అయ్యో రక్తం పోతోంది. పాపిష్ఠిప్రాణంపోదు. అమ్మా. నాకడసారికోరిక. ఒఖకోరిక-నీపాదాలట్టుకుంటా. తీరుస్తావా తల్లీ.

మేరీ:—తండ్రీ! అంత అపనమ్మకమా? నాప్రాణాలైన నీకొఅకర్పించనో ?.

మాట్యూస్:—అమ్మా-అంత మాటొద్దు. ఒట్టువెయ్యి-తీరుస్తావా?

మేరీ:—ఇదిగో ఒట్టు.

మాట్యూస్:—మాటతిరగని జాతినీది. ఇదిగో ఒఖపోటుపొడు-కత్తీసుకో-బాధ అయ్యో! అయ్యో!

మేరీ:—ఓ భగవంతుడా. ఎట్టి పరీక్ష తెచ్చిపెట్టావు - తండ్రీ -యింత నిర్దయుడవా—ఆ—సుఖంతీర్చుకుంటా-నాన్నా, కళ్లుమూసుకో. ఇదిగో అఖరి నమస్కారం. భగవంతుడిమీద దృష్టినిదానించు. కళ్లుమొయ్యి. కత్తితీసుకున్నా-ఇదిగో-ఒకటి-రెండు-మూడు.

మేరీ కత్తితో తన గుండెల్లో పొడుచుకుంది. తనతండ్రికి నమస్కారంచేస్తూ వెనక్కి-వాలింది. మాట్యూస్ కళ్లువిప్పాడు మేరీనిచూశాడు. 'ఓ మారీ—మరి మాటలేదు. మాట్యూస్ కట్టయి, రాయయి, వజ్రమయి పోయాడు. ఆ ఆత్మలు రెండూ ఒకదానిని ఒకటీతరువుకొంటూ నిత్యాత్మలో కలిసిపోయాయి.